ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 21.05.2025 సమయం 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ఛత్తీస్ ఘడ్ లోని నారాయణపూర్ జిల్లా లో జరిగిన ఎన్కౌంటర్లో కనీసం 20 మంది నక్సలైట్లు మరణించారు.
2. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనని ముఖ్యమంత్రి కొనియాడారు.
3. ఐఏఎస్ అధికారులు రాజకీయ నాయకులతో ఉన్నపుడు బాధ్యతగా వ్యవరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.
4. వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని అడవులు, వన్యప్రాణుల సంరక్షణ శాఖ ప్రధానాధికారి ఎలూ సింగ్ మెష్రూ హెచ్చరించారు.

ఎన్‌కౌంటర్

ఛత్తీస్ ఘడ్ లోని నారాయణపూర్ జిల్లా లో జరిగిన ఎన్కౌంటర్లో కనీసం 20 మంది నక్సలైట్లు మరణించారు. అబుజ్మడ్ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్కౌంటర్లో నక్సలైట్ల అగ్ర నాయకుడు ఒకరు మరణించినట్లు సమాచారం. ఈ ఘటనలో భద్రతా సిబ్బంది ఒకరు గాయపడ్డారు. పెద్ద సంఖ్యలో మావోయిస్టులు, నక్సలైట్ల అగ్ర నాయకులు ఉన్నారన్న సమాచారం మేరకు నారాయణపూర్, దంతెవాడ, బీజాపూర్, కొండగావ్ జిల్లాల్లో రెండు రోజుల నుంచి గాలింపు నిర్వహిస్తున్నారు.

ఎన్ఎస్‌డీ

రాజీవ్ గాంధీ వర్ధంతి

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నివాళులు అర్పిస్తున్నారు. ఈ రోజును ఉగ్రవాద వ్యతిరేక దినంగా కూడా పాటిస్తారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర సచివాలయం వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దివంగత ప్రధానమంత్రి యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని కొనియాడారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిదేనని  ఈ సందర్భంగా గుర్తు చేశారు.

సిద్దిపేట జిల్లాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ భారత దేశానికి సాంకేతిక విప్లవానికి తీసుకొచ్చారని, ఆయన చొరవతోనే ప్రస్తుతం టెక్నాలజీ వాడుతున్నామని అన్నారు.

పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ ఎంపీ హన్మంత్ రావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు పంజాగుట్ట సర్కిల్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆనాడు  చేపట్టిన కార్యాచరణ వల్లే నేడు దేశం సాంకేతిత రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించగలిగిందని మంత్రి జూపల్లి కొనియాడారు.

ఆర్థిక సరళీకృత విధానాలతో దేశాన్ని బలోపేతం చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కొనియాడారు.

ఆసిఫాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ దండే విఠల్ రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ ఆదర్శప్రాయుడని ,విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తి అని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు.

పిటిసి ఆసిఫాబాద్ జిల్లా, సిద్దిపేట జిల్లా పీటీసీ, డెస్క్

చీఫ్ సెక్రటరీ

నాగర్ కర్నూల్లో మంగళవారం జరిగిన ఒక సభలో ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్ళకి నమస్కరించిన ఉదంతంపై స్పందిస్తూ ఐఏఎస్ అధికారులు రాజకీయ నాయకులతో ఉన్నపుడు బాధ్యతగా వ్యవరించాలనీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. అనుచితంగా ప్రవర్తించకుండా ఉన్నతంగా వ్యవహరించాలని, అధికారులు హుందాగా ప్రవర్తించకపోతే ప్రజల్లో వారి పట్ల నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. ఈ సంఘటన ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రతిష్ట దెబ్బతిసే విధంగా ఉందని ఆయన అన్నారు. ఇకమీదట, రాజకీయ సమావేశాలలో ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఒక ఉత్తర్వులో పేర్కొన్నారు.

పీఎస్

కారుణ్య నియామకాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 16 మందికి కారుణ్య నియామక పత్రాలను కొత్తగూడెం సింగరేణి గనుల ప్రాంతీయ జనరల్ మేనేజర్ షాలెం రాజు ఈ రోజు అందజేశారు. సింగరేణి కొత్తగూడెం ఏరియాలో అర్హత కలిగి కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఈ ఉద్యోగ నియామక పత్రాలను అందించారు.

PTC-B.KGM

ఆపరేషన్ సిందూర్ - Col VV Rao:

మన దేశంపైకి వచ్చే శత్రు క్షిపణులను ఎన్నిటినైనా తిప్పికొట్టగల సామర్థ్యాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా మన దేశం ప్రపంచానికి ప్రదర్శించిందని మాజీ సైనిక ఉన్నతాధికారి కల్నల్ V V రావు చెప్పారు. ఆకాశవాణి విలేకరితో మాట్లాడుతూ.....

(Sound byte- కల్నల్ V V రావు)

MSL

రైల్వే స్టేషన్లు

రాష్ట్రంలో పునరాభివృద్ధి చేసిన బేగంపేట, కరీంనగర్, వరంగల్ అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఉదయం ప్రారంభిస్తారు. ఈసందర్భంగా కరీంనగర్ రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ శివ ప్రసాద్ రేపు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మా కరీంనగర్ ప్రతినిధి హనుమాండ్ల సంపత్ కుమార్ కు వివరించారు.

(సౌండ్ బైట్: కరీంనగర్ రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ శివ ప్రసాద్)

పీటీసీ కరీంనగర్

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ

రాష్ట్రంలో రేపటి నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమతున్నాయి. ఈ నెల 28 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయి. అన్ని పరీక్షా కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని హైదారబాద్ లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానిస్తారు.

డెస్క్

పోస్టల్ పేమెంట్ బ్యాంక్

ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ (IPP) ద్వారా పట్టణ, గ్రామీణ ప్రజలకు తక్కువ ప్రీమియంకే ప్రమాద బీమా పథకాలు పొందవచ్చని నల్లగొండ తపాలా కార్యాలయ హెడ్ పోస్ట్మాస్టర్ స్వర్ణలత అన్నారు. 18నుంచి65 ఏళ్ల లోపు వారు కేవలం ఆధార్ కార్డు ద్వారా ఈ పథకం కింద ఇన్సూరెన్స్ లబ్ది పొందవచ్చని మా నల్లగొండ ఆకాశవాణి ప్రతినిధి రామకృష్ణకు వివరించారు.

(బైట్ .... స్వర్ణలత, నల్లగొండ హెడ్ పోస్ట్మాస్టర్, పోస్టల్ డిపార్ట్ మెంట్)

పీటీసీ, నల్లగొండ

ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి

నాగర్ కర్నూల్ పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని శాసనమండలి సభ్యులు దామోదర్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని సిసి రోడ్డు పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణంలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పట్టణాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

PTC నాగర్‌కర్నూల్ జిల్లా

వన్యప్రాణులు

వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని అడవులు, వన్యప్రాణుల సంరక్షణ శాఖ ప్రధానాధికారి ఎలూ సింగ్ మెప్రూ అన్నారు. జిల్లాలోని పెంచికలపేట రేంజ్ పరిధిలోని కొండపల్లి వద్ద పులిని వేటాడిన నేపథ్యంలో ఆ ప్రదేశాన్ని అడవుల సంరక్షణాధికారి శాంతారామ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీశాఖ సిబ్బంది అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పులిని వేటాడిన సంఘటనలో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎలూ సింగ్ తెలిపారు.

ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

వాతావరణం

రాగల 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని అంచనా వేసింది. వచ్చే మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల సెల్సియస్ నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రేపు కూడా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

పీఎన్

యాక్సిడెంట్

రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించారు. మరో వ్యక్తి గాయపడ్డారు. కుంట్లూరు వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని హయత్ నగర్ పోలీసులు తెలిపారు. గాయపడిన వ్యక్తిని హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పీఎన్